# The Word of Truth

# సత్యవాక్కు

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల

# సువార్త ప్రసారములు

**తెలుగు — స త్య వా ణి**

ఆదివారము నుండి శనివారము వరకు మధ్యాహ్నం **2-30** గం॥లకు

**హిందీ — సత్యసుసమాచార్**

మంగళవారము, గురువారము, శుక్రవారము — 9-00 to 9-15 P.M.

శనివారము — 9-45 to 10-00 P.M.

**ఇంగ్లీషు — The Voice of Truth**

ఆదివారము — 10-15 to 10-30 P.M.

మంగళవారము — 9-30 to 9-45 P.M.

**తమిళం — The Way of Truth**

మంగళవారము — 5-30 to 5-45 P.M.

గురువారము — 6-45 to 7-00 P.M.

శుక్రవారము — 6-45 to 7-00 P.M.

**మలయాళం — The Voice of Truth**

మంగళవారం — 3-45 to 4-00 P.M.

శుక్రవారము — 3-45 to 4-00 P.M.

---

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికీ వినిపించండి.

తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరునామాకు వ్రాయండి :

**SATYAVANI**

**P.O. Box 80, KAKINADA – 533 001**

---

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ-1

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P.O. Box 80, KAKINADA-533 001**

*Editor*
**J.C. CHOATE**

*Managing Editor*
**JOSHUA GOOTAM**

*Pleading for restoration of pure New Testament Christianity.*

సంచిక 3 — అక్టోబరు **1980** — సంపుటి 1


## సంపాదకీయము

## బోధకుల ఆవశ్యకత

**( *The Need for Preachers* )**

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి" యని క్రీస్తు చెప్పెను (మార్కు 16:15, 16). "వాక్యమును ప్రకటించుము; సమయమందును, అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుము, ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము" అని పౌలు తిమోతికి వ్రాసెను (2 తిమోతి 4:2). మరల అతడిట్లు చెప్పెను: "ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసింతురు? ప్రకటించువాడు లేకుంటె వారెట్లు విందురు? ప్రకటించువారు

పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదము లెంతో సుందరమైనవి అని వ్రాయబడి యున్నది" (రోమా 10:13-15).

క్రీస్తు సువార్తను ప్రకటించుటలో బోధకుని ప్రాముఖ్యతను ఈవచనముల నుండి మనము వెంటనే చూడగలము. అతనికొక కొంత ఖచ్చితమైన స్థానము, ఒక ప్రత్యేక ఆవశ్యకత యున్నది. రక్షణ శుభవార్తయైన ప్రభువు వర్తమానమును, క్రీస్తు సువార్తను అందించువాడతడే అయ్యున్నాడు.

అనేక బోధకుల ఆవశ్యకత ఎంతైనా ఇప్పు డున్నది. వారు క్రైస్తవులు, నమ్మకముగా యున్న క్రీస్తు సంఘసభ్యులు, నిష్కపటులు మరియు సమర్పించుకొనినవారు. అంతేకాదు, వారు దేవుని వాక్యజ్ఞానము కలిగి, దేవుని సత్యవాక్యమును నశించుచు మృతి జెందుచున్న లోకానికి ప్రకటించు శక్తి సామర్థ్యములు కలిగినవారు.

ప్రపంచమందంతటా అనేకమంది బోధకుల అవుసరత ఎంతో యున్నది. భారతదేశయులోనే ప్రతి పట్టణమునకు, గ్రామమునకు ప్రతి వ్యక్తికి రక్షణ వర్తమానము నందించుటకు వందలకొలది, వేల కొలది సువార్తికుల అవుసరత ఎంతో యున్నది. భారత దేశములో క్రీస్తు సంఘము ఇంకను బాల్యదశలోనే యున్నందునను, సంఖ్యలో స్వల్పముగానే యున్నందునను ఈ పనిని చేయుటకు, ప్రజలను మార్పు చేసి, బోధించి తర్ఫీతు నిచ్చుటకు కొంతకాలము పట్టును. అట్లే స్థానిక సంఘములుకూడ పెరిగి తమ బోధకులను తామే పోషించుకొనే స్థితి వచ్చుటకు కొంతకాలము పట్టును.

ఈలాగా బోధించుటకు ఆసక్తిగలవారు త్యాగమూర్తులై తమ అవుసరతలను తీర్చుకొనుటకు ఒక వృత్తిలో నిమగ్నులై యుంటూ లేదా తమ కుటుంబ సభ్యులపై ఆధారపడుచు బోధించుటకు ఇష్టపడవలెను. అప్పుడు దేవుని వాక్యమును బోధించుటకు లేక ఉపదేశించు

టకు తమకు దొరికిన ప్రతి అవకాశమును వారు సద్వి: యోగము చేసి కొన వలెను. అట్టి సమర్పణ జీవితమునుబట్టియు, నిస్వార్ధ సేవను బట్టియు క్రీస్తు సువార్త వ్యాప్తి జెందును.

ఈ గొప్పపనిలో పాలు పుచ్చుకొనుటకు ఆసక్తిని చూపించు వారిలో నీవొకడవేమో. అయితే యిది కష్టమైన పనియని, దీనినుండి నీవు పొందే భౌతిక లాభము ఏమియు లేదని నీవు జ్ఞప్తి యుంచుకొన వలెను. అంతేకాదు, నీకున్న శ్రేష్ఠమైన దాని నంతటిని ఈ పనిలో విని యోగించవలసి వచ్చును. ఇదే సమయములో వేషధారులు, జీత గాండ్రు మొదలయినవారు పనికిరారు అని జ్ఞాపక ముంచుకొనుము. అట్టివారు త్వరలో కనుగొనబడి నిరాకరింపబడుదురు. క్రీస్తు కొరకు సేవచేయువాని జీవితమును గూర్చి మనము చెప్పుకొనుచున్నాము. దీనిలో సత్యమును బోధించుట మరియు ఆత్మలను రక్షించుట ఇమిడి యున్నది.

ఇతరులకు క్రీస్తును గూర్చి బోధించుట, రక్షణ మార్గమును గూర్చి మరియు ప్రభువు కోరుచున్న ప్రతి దానిని గూర్చి బోధించుట ఒక బోధకుని పనియై యున్నది. దీనిని అతడు ఒకనికేగాని, డజను మందికేగాని, వేలకొలది ప్రజలకేగాని లేక తాను బోధించుటకు లభ్యమైన ఎంతమందికైనాగాని అతడు బోధింపవచ్చును. అతడొక బహిరంగసభలోగాని, రేడియోద్వారాగాని లేక అచ్చువేయించిన పత్రికలద్వారాగాని లేక మరింకొక విధముగాగాని మానవునికి దేవుని వర్తమానమును తెలియజేయ వచ్చును.

సువార్త బోధించుట సులభమని, దానివలన ధనమును సంపా దించవచ్చునని, గొప్ప పేరుప్రఖ్యాతులు గడించవచ్చునని ఒకడు తనకు తానే యజమానిగా యుండ వచ్చునని కొందరు తప్పుగా భావించుచున్నారు. ఒక విదేశీయుని దగ్గిర జీతగానిగా కుదిరి తమ యిష్టానుసారముగా ప్రవర్తించుటకు అభిప్రాయ పడువారున్నారు.

మరికొందరు తమ స్వంతసంఘమునే కలిసియుండి ఒక గుంపును నడిపింపగోరుదురు. కొందరు ఇట్లు చేయవచ్చునేమోగాని క్రైస్తవుని గురి మాత్రము వేరై యున్నది.

బోధకునిగా యుండవలెనంటే ఒకనికి ఆత్మల ప్రేమ యుండవలెను. అతడు సత్యవాక్యము నెరిగినవాడై యుండవలెను. అతడు దేవునికి విధేయత చూపినవాడేగాక, తాను బోధించుదానిని జరిగించువాడై యుండవలెను. సంపూర్ణ సమర్పణ, కార్యదీక్ష కలిగినవాడు ఒకడు క్రీస్తు సువార్త వ్యాప్తికి ఎక్కువ తోడ్పడగలడు.

ఈ గొప్పపనిలో మీరు మాతో ఏకీభవించెదరా? నీవెవరవో నీవేమై యున్నావో నీవెరుగుదువు. నీవున్నచోటనే ఆరంభించుము. నీవు క్రైస్తవుడవైన యెడల ఈ సుకృత కృషికొరకు నీ బైబిలును ప్రతిదినము పఠించుచు సిద్ధపడుము. ఎక్కువ సమయమును ప్రార్థనలో గడుపుము. నీచుట్టూ యున్నవారికి క్రీస్తునుగూర్చి చెప్పుము. గుంపులకు క్రీస్తును గూర్చి చెప్పే అవకాశములను వెదకుము. నీస్థానిక సంఘములో బహుశ వాక్యమును బోధించుమని నిన్నడుగుదురేమో. నీ కొరకు కొన్ని లక్ష్యముల నేర్పరచుకొనుము. వాటిని సాధించుటకు కృషిచేయుము. దేవుని వాక్యమును బోధించుటకు నీవు నిశ్చయించుకొనిన యెడల దానిని తప్పక నీవు చేయగలవు.

అన్నిటికంటె ఈలోకములో సువార్త బోధించుట ఉత్కృష్టమైన పనియై యున్నది. నీవు సరియైన మనస్తత్వము కలిగి నిష్కపటమైన హృదయముతో ఆపనిలో నిమగ్నుడవైన యెడల ప్రభువు నీ ప్రయత్నములను దీవించును. అంతేకాకుండా నీపనిద్వారా ఆత్మలు రక్షింపబడుచు రాబోయే లోకమునకు సిద్ధపరచబడుచున్నవని తెలుసుకొనుటలో నీకు ఎంతో సంతృప్తిగా యుండును. నీ జీవితములో నీవేమిచేసినను ఇంతకన్నా ఎక్కువ చేయలేవు.

# మానవుని రక్షించుటకు దేవుని పథకము

**(*God's Plan for saving Man*)**

పాపము నుండి మానవుని రక్షించు నిమిత్తము సర్వ శక్తిగల దేవుడు సంకల్పించెను. మానవులు తమ పాపముల అపరాధము నుండి విడుదల పొందవచ్చును. పాపము యొక్క బానిసత్వము నుండి వారు స్వతంత్రము పొందవచ్చును. మరియు మానవులు పాపపు శిక్ష నుండి తప్పించుకొనవచ్చును. అయితే మానవుని రక్షించు దేవుని పథకమును గూర్చి దేవుని గ్రంథము నుండి కొన్ని సంగతులను మీకు తెలియ జేయ గోర్తాను. యేసుక్రీస్తు మరణమునకు లోనై, మరణము నుండి సజీవునిగా లేచిన తరువాత యిట్లు పలికెను: "క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు, యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింప బడుననియు వ్రాయబడి యున్నది" (లూకా 24:46, 47).

మానవుని రక్షించు దేవుని పథకము ప్రకటింప బడవలెను. ఆయన పేరట మారుమనస్సు పాపక్షమాపణ ప్రకటింప బడవలెను. సువార్త ప్రకటన యను వెర్రితనముచేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్ప మాయెను అని లేఖనములు చెప్పుచున్నవి (1 కొరింథీ 1 : 21). సువార్తను ప్రకటించుట కొందరికి యిష్టము కాకపోయినను మానవుని రక్షించు దేవుని సంకల్పము బోధింపబడవలసినదై యున్నది. దేవుని సువార్తను బోధించుట యొక్క ప్రాముఖ్యతను మనము గ్రహించవలెను. మానవుడు జ్ఞానము కలవాడు. తన జీవితములో నిర్ణయములను గైకొను శక్తి గలవాడు. అతడు గైకొను నిర్ణయములు మంచివిగాని చెడ్డవిగాని కావచ్చును, గాని అతడు నిర్ణయములను గైకొనవలసి వచ్చును.

సువార్త ప్రకటనలో దేవుని యొక్క సంకల్పము మానవునికి తెలియజేయబడును. మానవుని జ్ఞాన వికాసము కొరకు సువార్త ప్రకటన పనిచేయును. కాని యెవరిని సేవించెదనో యను నిశ్చయతను మానవుడు గైకొనవలెను ఏల యనగా ఎవడును ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు (మత్తయి 6:24). తన జీవితములో ఏ మార్గమందు ప్రయాణించవలెనో మానవుడే నిర్ణయించుకొనవలెను. "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆదారి విశాలమునై యున్నది, దానిద్వారా ప్రవేశించువారనేకులు. జీవమునకుపోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నది, దానిని కనుగొనువారు కొందరే" యని యేసు బోధించెను (మత్తయి 7:13, 14).

స్వప్నములద్వారాను, దర్శనములద్వారాను లేక దేవుని స్వరమును నేరుగా వినుటవలనను ప్రజలు రక్షింపబడుటలేదు. మనుష్యులిచ్చే సాక్ష్యములనుబట్టి వారు దేవుని చిత్తమును తెలిసికొనలేరు. తమ రక్షణార్థమైన దేవుని సంకల్పమును మానవులు దైవప్రేరిత గ్రంథమగు బైబిలును చదువుటద్వారా మాత్రమే తెలిసికొనగలరు (2 తిమో 3:16, 17).

మానవుని రక్షించు పథకములో దేవుని కుమారుని యొక్క మరణము అత్యవసరమని మనము గ్రహించుట యేగాక లూకా 24:46, 47 ప్రకారము అది ప్రకటింపబడుటకూడ అత్యవసరమై యున్నది. క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు, అది సమస్తజనులలో ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది.

మానసిక శాస్త్రము మానవుని పాపములకు ఒక సహజమైన విరుగుడును స్థాపించుటలేదు. పాపము చేసినవాడు అపరాధి. ఈ అపరాధమును తొలగించునది మానసిక శాస్త్రములో యేదియును లేదు

అందరును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవు చున్నారు (రోమా 3:23). పాపము యొక్క సమస్యలను పరిష్కరించుటకు తత్వశాస్త్రములో ఏమియును లేదు. పాపము యొక్క ఉనికిని తిరస్కరించినంత మాత్రమున అవినీతి తొలగిపోదు. మంచి చెడుగులను దేవుడే నిర్ణయించి ప్రకటించెను.

నైతికముగా మంచి జీవితమును జీవించుచున్నంత మాత్రమున పాపపుసమస్య పరిష్కరింప బడబోదు. మానవులు తమ స్వనీతి క్రియలనుబట్టి తమ్మును తాము రక్షించుకొనలేరని బైబిలు విపులముగా బోధించుచున్నది. మానవుని నీతిక్రియ లన్నియు దేవుని దృష్టిలో మురికి గుడ్డలవంటివని యెషయా 64:6 లో వ్రాయబడి యున్నది.

పాపము నుండి రక్షింపబడవలెనంటే మానవులు క్రీస్తు యొక్క మరణముపై ఆధారపడవలెను. దేవుని కుమారుడైన క్రీస్తు రక్తము ద్వారానే పాపము నుండి విమోచన కలుగును (ఎఫెసీ 1:7). క్రీస్తు రక్తము ద్వారానే పాపక్షమాపణ లభించును (కొలస్స 1:14). క్రీస్తు యొక్క మరణముద్వారా పాపమును నుండి వేరుపడిన మానవుడు దేవునితో సమాధాన పడగలడు (రోమా 5:10). క్రీస్తు యొక్క రక్తము ద్వారానే మానవుడు నీతిమంతుడని తీర్చబడును (రోమా 5:9).

దేవుని ఆజ్ఞాతిక్రమమే పాపము. ఆజ్ఞాతిక్రమమునుబట్టి శిక్ష కలుగుట తప్పదు. పాపమువలన కలుగు జీతము మరణము (రోమా 6:23). అతి పరిశుద్ధుడైన దేవుడు పాపముతో సహవాసము చేయ లేడు. గాని ఆయన మానవుని ప్రేమించి అతని రక్షింప బూనుకొనెను. మానవులను పాపము నుండి రక్షించు నిమిత్తము దేవుడు మన యతిక్రమముల నన్నిటిని యేసుక్రీస్తుపై మోపెను. దేవుడు తన ఏకైక కుమారుని పాప ప్రాయశ్చిత్తార్థబలిగా నర్పించెను. "ఎందుకనగా మన మాయనయందు దేవుని నీతి అగునట్లు పాప మెరుగని ఆయనను మన

కోసము పాపముగా చేసెను" (2 కొరింథీ 5:21). మానవుని రక్షించు దేవుని పథకములో క్రీస్తు యొక్క మరణము అత్యవసరము. ఇది ప్రకటింప బడవలెను. దేవుని యొక్క సంకల్పము లేనిదే మానవులు తమ్మును తామే రక్షించుకొన జాలరని మానవులు ఎరుగవలెను. అంటే పాపము నుండి విమోచించు క్రీస్తు రక్తమునకు వేరుగా మానవుడు రక్షింపబడజాలడు. క్రీస్తు శ్రమపడని యెడల పాపక్షమాపణ దొరకక పోవును. గాని ఆయన మరణముద్వారా మనకు జీవము ప్రసాదింపబడెను. అందుకే "ఇమ్మానుయేలు రక్తము ఇంపైన యూటగు, ఓపాపి యందు మునుగుము, పాపంబు బోవును" అని మనము పాడుచూ యుంటాము.

మానవులు పాపము నుండి రక్షింపబడుటకు క్రీస్తు యొక్క మరణము అవుసరము. ఆయన సిలువపై మరణించుట ఎంత ప్రాముఖ్యమో మృతులలో నుండి సజీవుడై లేచుటకూడ అంతే ప్రాముఖ్యము. క్రీస్తు మృతులలో నుండి లేచుటయు, మానవులకు పాపక్షమాపణ అనుగ్రహింప బడుటయు అనునవి ఒకదానితో ఒకటి సంబంధము కలిగి యున్నట్లు లూకా 24:46, 47 లో మనము చూడగలము. మానవుని పాపములు క్షమించబడవలెనంటే, క్షమించేవారికి అధికారముండవలెను. అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని యేసు మార్కు 2:10 లో చెప్పెను. పరలోక దేవుని ఆజ్ఞను అతిక్రమించుట పాపము గనుక, పాపక్షమాపణ దేవుని పనియై యున్నది. "పాపముచేయు ప్రతి వాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని" భక్తుడైన యోహాను వ్రాసెను (1 యోహాను 3:4, 5).

1 కొరింథీ 15వ అధ్యాయములో అపొ. పౌలు క్రీస్తు యొక్క

పునరుత్థానమునకును మానవుల పాపక్షమాపణకును గల సంబంధమును చూపించెను. "క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు" అని అతడు 17వ వచనములో పలికెను. క్రీస్తు లేపబడని యెడల ఆయన దేవుని కుమారుడు కాడు గాని ఆయన మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగా ప్రభావముతో నిరూపింపబడెను గనుక (రోమా 1:4) పాపములు క్షమించుటకు ఆయనకు అధికారమున్నది. పాపక్షమాపణ ఆయన నామమున ప్రకటించ బడవలెనని వ్రాయబడి యున్నది. ఆయన నామమున అనగా ఆయన అధికారమునుబట్టి అని యర్థము. అందుకే పునరుత్థానుడైన యేసు భూలోకమందును, పరలోకమందును నాకు సమస్తాధికార మీయబడి యున్నదని చెప్పెను (మత్తయి 28:18).

లూకా 24వ అధ్యాయములో మనము చూచిన రీతిగ ప్రభువు నామమున మారుమనస్సు, పాపక్షమాపణలు ప్రకటించుట యెరూషలేములో ఆరంభము కావలసి యుండెను. క్రీస్తు పునరుత్థానుడైన మొదటి పెంతెకోస్తునాడు అది అక్షరాల నెరవేరెను. ఆదినమున యెరూషలేములో సమకూడిన వేలకొలది యూదులకు యేసుక్రీస్తు సువార్తను మొట్ట మొదటిగా పేతురు ప్రకటించెను. ఆ సువార్తను వినినవారు సహోదరులారా, రక్షింపబడుటకు మేమేమి చేయవలెనని అడుగగా, పేతురు "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని చెప్పెను (అపొ. కా. 2:37, 38). ఈ ప్రజలు పాపక్షమాపణ పొందవలెనంటే వారు యేసుక్రీస్తు నామమున లేక ఆయన అధికారమునుబట్టి మారుమనస్సు, బాప్తిస్మము పొందవలెనని పేతురు చెప్పెను. అతని మాటల నంగీకరించిన ఇంచుమించు మూడు వేలమంది ఆనాడు బాప్తిస్మము

పొందిరి, రక్షింపబడిరి. వారివలె ఈనాడు నీవును యేసునందు విశ్వాస ముంచి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, క్రీస్తునందలి నీ విశ్వాసమును బహిరంగముగా ఒప్పుకొని, పాపక్షమాపణ నిమిత్తము నీటిలో ముంచడము బొందిన యెడల, రక్షింప బడుదువు. దేవుడు నిన్ను రక్షించుటకు ఏర్పరచిన ఈ గొప్ప సంకల్పమును నీ వెట్లు నిరాకరించ గలవు ?

—జాషువా గూటం

---

## రేపు

—ఇసుకపట్ల ఇజ్రాయేల్

స్కూల్ ఆఫ్ ప్రీచింగ్, కాకినాడ-4

రక్షణ విషయములో రేపు అనే పదము నిర్లక్ష్యమును, అశ్రద్ధను సూచిస్తుంది. ఈ రేపు అనే పదముద్వారా అనేకమంది వ్యక్తులు భ్రష్టత్వమునకు దిగజారి, నిత్యనరకానికి దగ్గర అయ్యి, నిత్యరక్షణకు దూరం అవుచున్నారు. అశ్రద్ధ నుండి రేపు అనే పదము బయలు ఫడును. ఈ అశ్రద్ధద్వారానే హీనస్థితి ఏర్పడును. రేపు అనుటకు బదులు నేడు అన్నచో ఎంత సంతోషం, ఎంత ఆశీర్వాదం! రేపు అనే పదంలో నిస్పృహా, నిరాశ, అశ్రద్ధ కనపడుతుంటే, నేడు అనే పదంలో సంతోషం, ఆనందం, ఉత్సాహం కనపడుతుంది. అదే పరిశుద్ధ గ్రంథమైన బైబిలు చెప్పుచున్నది.

"రేపేమి సంభవించునో మీకు తెలియదు, మీజీవ మేపాటిది? మీరు కొంతసేపు కనపడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే" వని యాకోబు 4:14 చెప్పు చున్నది.

కావున రేపేమి సంభవించునో మనకు తెలియదు గనుక "నేడు" అనెడి సమయ ముండగానే సిద్ధపడుట మంచిది. నేను యౌవ నస్థుడను, యౌవనురాల్ని ముసలితనము వచ్చినతరువాత రక్షణ పొందె దను అని అనుకొనినచో దేవుని దృష్టిలో ముసలి, పడుచుతనములు లేవు. ఆయనకు అందరూ సమానులే. గనుక "నేడు" అనెడు సమయ ముండగానే రక్షణ పొందుట మంచిది.

"నీవు నా కుమారుడవు, "నేడు" నిన్ను కనియున్నాను" అని కీర్తనలు 2:7 చెప్పుచున్నది. అనగా, నీవు దేవుని వాక్యం విని, విశ్వ సించి, మారుమనస్సు పొంది, ఒప్పుకొని, బాప్తిస్మం పొందిన రోజునే ఆయన నిన్ను కనియున్నానని చెప్పుచున్నాడు. అంతేగాని, రేపు కంటాను, ఎల్లుండి కంటానులే అని ఆయన చెప్పుటలేదు. ఈరోజుల్లో చాలమంది వాక్యం వింటున్నారు. విశ్వసిస్తున్నారు. మారుమనస్సు పొందుతున్నారు. ఒప్పుకుంటున్నారు కాని, బాప్తిస్మం పొందుటకు వాయిదాలు వేస్తున్నారు. దీనికి కారణం నిర్లక్ష్యము చేయుటలో "రేపు" అనేమాట కనపడుటయే. ఉదా:-ఉద్యోగ ప్రకటన. ఒక వ్యక్తికి ప్రభుత్వమువారు ఒక ఉద్యోగం ఇచ్చి, ఒక నిర్ణీత సమయ ములో ఆపనికి హాజరు కావలసినదిగా కోరిన యెడల, ఆవ్యక్తి నిర్ల క్ష్యము చేసి, "రేపు" వెళ్ళవచ్చు ననుకొనిన యెడల అతనిపని ఏమౌను? మరియు ఒక టెలిగ్రామ్ ఒక వ్యక్తికి సకాలంలో చేరని యెడల అతని పరిస్థితి ఎలా వుండును?

అట్లాగే రక్షణను నిర్లక్ష్యము చేసినవాడు నిత్యానాశనమునకు పోవును.

యాకోబు ఆస్తిని సంపాదించుట చూచి, లాబాను కుమారులు అసూయ చెందిరి. యాకోబు దానిని విని, అతని ముఖమును మాడ్చు కొనెను. యాకోబు లాబాను ముఖమును చూచి నప్పుడు అది నిన్న

మొన్న వుండినట్లు అతని యెడల లేదు (ఆదికాండము 31:2). ఈవేళ విషయము రేపటికి ఇంకా అభివృద్ధి చెందును. అట్లు చెందకుండ యాకోబు "నేడు" అనెడు సమయముండగానే తన స్వదేశమునకు ప్రయాణమైనాడు. అందుచే ఆస్తిమంతుడైనాడు.

అరణ్యములో ఇశ్రాయేలీయులు మన్నాను భుజించారు. దానిని రేపటికి నిలువ వుంచవద్దని మోషే వారికి ఆజ్ఞాపించెను. కాని కొందరు దాచుకొనగా, అది కుళ్ళిపోయినది. అలాగే ఎప్పటి రక్షణను అప్పుడే స్వీకరింపవలెనుగాని, రేపు అని అశ్రద్ధచేస్తే మన్నా కుళ్ళిపోయినట్లే రక్షణ అనే తరుణమునకు దూరము అయ్యి మనిషి కృంగి పోతున్నాడు.

సిలువపైనున్న దొంగ ఆయనను చూచి, నీవు నీ రాజ్యముతో వచ్చినప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనుమని చెప్పెను. అయితే ప్రభువు "నేడు నీవు నాతోకూడ పరదైసులో వుందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను" (లూకా 23:42, 43). ఆదొంగ తన భవిష్యత్ కొరకు అడిగెను గాని ప్రేమగల దేవుడు 'నేడు' అని సమాధానమిచ్చెను. గనుక "నేడు" అనెడి సమయ ముండగానే రక్షణ పొందుట మంచిది. రేపు మనదికాదు. "రేపటి దినమును గూర్చి అతిశయపడకుము. ఏదినమున ఏది సంభవించునో అది నీకు తెలియదు" (సామెతలు 27:1).

మనము రక్షణ పొందివుంటే ఆయన రాకడకై ధైర్యముగా కనిపెట్టిన యెడల జీవకిరీటాన్ని చేజిక్కించుకోగలం.

కనుక ప్రియచదువరీ, నీవు ఇంకను రక్షణ పొందకుండా వుంటే 'నేడే' రక్షణ పొందుము. పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు ఈ లోకమునకు వచ్చెను. అందువలన ఇంత గొప్పరక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? (హెబ్రీ 2 : 3). కాబట్టి "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరింథీ 6:2).

ఇదిగో ఇప్పుడే అంటే ఈనాడే, రేపు మనది కాదుసుమా! అందుచేత నీవు ఇంకను రక్షణ పొందలేని యెడల, దేవుని వాక్యం విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, క్రీస్తు దేవుని కుమారుడని నమ్మి, ఆయనను ఒప్పుకొని, బాప్తిస్మము పొందిన యెడల నీవు రక్షించబడుదువు. లేని యెడల నిత్యనరకమునకు పోవుదువు!

---

# రక్తము

(Blood) —C. G. ఏనిస్

దేవుడు ప్రేమామయుడైన దేవుడై యున్నాడు. ఆయన ఆజ్ఞలకు అందరు లోబడవలెను. మన ప్రభువైన యేసు ఆయన తండ్రికి లోబడెను. గనుక మనము క్రీస్తునకు లోబడవలెను. "నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచి యుందురు (యోహాను 15 : 10). పరిశుద్ధ బైబిలు గ్రంథము ఆత్మావేశము వలన వ్రాయబడినది గనుక దేవుని యొక్క చిత్తము మనకు తెలియును. క్రొత్త నిబంధన మాట్లాడుచున్నట్లయితే క్రీస్తు మాట్లాడినట్లే. మన మందరము విని లోబడవలసినదే. వెలిచూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము (2 కొరింథీ 5:6). విశ్వాసము, బైబిలు ఒకదానితో నొకటి ముడివడియున్నవి. అవి వేరు కాబడవు: వినుటవలన విశ్వాసము కలుగును; క్రీస్తునుగూర్చిన మాట వినుటవలన కలుగును (రోమా 10:17).

## రక్తమును గూర్చి బైబిలు యేమి చెప్పుచున్నది?

రక్తము ప్రాముఖ్యమైనదా? దేవునికి యెల్లప్పుడు రక్తము ప్రాముఖ్యముగానే ఉన్నది. క్రైస్తవులు మానవ రక్తమును చిందింప కూడదు: "నరహత్య చేయవద్దు" (మత్తయి 5:21). పాత నిబంధన చట్టము క్రింద దేవునికి హోమముగా రక్తము అర్పింప బడెను:

యెహోవా సన్నిధిని కోడెను వధింపవలెను. ఆకోడె రక్తము తీసుకొని బలిపీఠపు టడుగున పోయవలెను (నిర్గమ 29:11, 12). దేవుడు అన్ని యుగములలో రక్తపు అర్పణలను ఆజ్ఞాపించినను, జంతువుల రక్తము పాపమును తీసివేయలేక పోయెను.

## రక్తము నందు ప్రాణమున్నదా ?

రక్తము దేహమునకు ప్రాణమని బైబిలులో దేవుడు చెప్పు చున్నాడు : "రక్తము దేహమునకు ప్రాణము" (లేవి 17:11). రక్తమే దేహమునకు ప్రాణము (ఆది 9:4). దేవునికిని రక్తముకు చాలా దగ్గర సంబంధ మున్నది.

## మన రక్షణకు, రక్తముకు ఏమైనా సంబంధమున్నదా ?

క్రొత్త నిబంధన ఇట్లు బోధించుచున్నది : "ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1 : 7). క్రీస్తు శరీరమైన సంఘములో ఆయన రక్త మున్నది (అపో. కా. 20:28). రక్షింప బడినవారందరు తమ పాపమును కడిగివేసుకొనుట కొరకు క్రీస్తు సంఘమునందు యేసును సేవింపవలెను. క్రీస్తు యొక్క రక్తముతో మన పాపములన్నియు కడిగివేయ బడినవి. "మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపముల నుండి మనలను విడిపించినవారికి..." (ప్రకటన 1:6). మన రక్షణ విషయ ములో జంతువుల రక్తమునకు ఏలాటి సంబంధములేదు కాని క్రీస్తు యొక్క రక్తములో సమస్తమును ఇమిడి యున్నదని లేఖనములు బోధించుచున్నవి : క్రీస్తు యొక్క రక్తము చిందింప బడకుండ పాప విముక్తిలేదు (హెబ్రీ 9:22). ఒకడు తన పాపమును సాధ్యమైనంత త్వరముగా కడిగివేసుకొన వలెను : "నీవు తడవు చేయుట ఎందుకు ? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీపాపము

లను కడిగివేసికొనుము" (అపో.కా. 22:16). బైబిలు బాప్తిస్మములో రక్తము (క్రీస్తు పాత్ర) మరియు నీరు (మానవుని పాత్ర) ఇమిడి యున్నవి (యోహాను 19:34; 1 యోహా 5:6-8; 1 పేతురు 3:21). "ఇదిగో నీళ్లు" (అపో.కా. 8:36). క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు (గలతీ 3:27). ఇది విశ్వాసముచవలన జరిగెను (గలతీ 3:27). ఒకడు బాప్తిస్మము వలన క్రీస్తును ధరించుకొన్నట్లయితే క్రీస్తు యొక్క రక్షించు రక్తములోనికి వచ్చినట్లే.

## రక్తమును తినుటగాని, త్రాగుటగాని తప్పా ?

ఇహలోక సంబంధులకు యెటువంటి విధులులేవు. వారు అపవాది అనుచరులు గనుక వారు రక్తము తినినను, త్రాగినను సాతానుడు పట్టించుకోడు. గాని ఈ విషయమును గూర్చి దేవుని వాక్యములో నిశ్చితమైన ఆజ్ఞలు కలవు: "మీరు రక్తమును మాత్రము తినక దానిని నీళ్లవలె నేలమీద పారబోయవలెను" (ద్వితీ 12:16). ఇది పాత నిబంధనలో ఉన్నను దేవుని మనస్సును తెలియజేయు ఆజ్ఞయే. ఆ ఆజ్ఞకు అవిధేయులైవారి ఉదాహరణ: "జనులు గొఱ్ఱెలను ఎడ్లను పెయ్యలను తీసికొని నేలమీద వాటిని వధించి రక్తముతోనే భక్షించినందున - జనులు రక్తముతోనే తిని యెహోవా దృష్టికి పాపము చేసిరి" (1 సమూ 14:32, 33). అనాది కాలము నుండియు దేవుడు రక్తము తినుటను నిషేధించెను. చాలామంది అన్యులు శత్రువుల పుర్రెలను గిన్నెలుగా జేసికొని వాటిలో వారి రక్తమును త్రాగిరి.

## ఈనాడు క్రొత్త నిబంధన ఏమి ఆజ్ఞాపించుచున్నది ?

ఆహారము కొరకు వధింపబడిన జంతువుల రక్తము భూమిపై చిందింప బడవలెను. వాటిని గొంతుపిసికి చంపి, వాటి రక్తమును వాటియందే ఉంచకూడదు. వాటిని వధించి, రక్తమును భూమిపై

పారబోయవలెను. దానిని యిక ఉపయోగించరాదు. రక్తముతో ఎటువంటి అహారము తయారు చేసినను అదిపాపమే. విశ్వాసము వలన నడుచుకొనువారు, దేవు డీయాజ్ఞ నెందుకు యిచ్చెనని ప్రశ్నించరు గాని దానికి లోబడుదురు. రక్తమును భక్షించుట గూర్చి క్రొత్త నిబంధనలో క్రైస్తవుల కున్న వాక్యములు: 1. విగ్రహ సంబంధమైన అపవిత్రతను, 2. జారత్వమును, 3. గొంతు పిసికి చంపిన దానిని, 4. రక్తమును విసర్జింపవలెను (అపొ. 15:20, 28, 29; 21:25).

యేసుక్రీస్తు తన్ను తానే అర్పించుకొని, నీకొరకును, నాకొరకును ఆయన ప్రశస్తమైన రక్తమును సిలువపై చిందించెను. ఆయన యొక్క రక్తము క్రైస్తవులను విమోచించి, నీతిమంతులుగా తీర్చుచున్నది.

"ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయనద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము" (రోమా 5 : 9). "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగి యున్నది" (ఎఫెసీ 1:7).

## క్రైస్తవులు కానివారు ఏమి చేయవలెను?

1. క్రీస్తు వాక్యమును వినవలెను. రోమా 10:17
2. క్రీస్తు వాక్యమును నమ్మవలెను. యోహాను 8:24
3. క్రీస్తు చెప్పినట్లు మారుమనస్సు నొందవలెను. లూకా 24:47
4. క్రీస్తు యొక్క నామమును ఒప్పుకొనవలెను. రోమా 10:10
5. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందవలెను. మార్కు 16:16
6. దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించ వలెను. యోహాను 4 : 4.

ప్రియుడా! నీవు క్రైస్తవుడవా? కానట్లయితే, క్రైస్తవుడవై లేఖనానుసారముగా దేవుని ఆరాధించుము. ★

# మరణకరమైన పాపము

**(*Sin unto Death*)**

—ప్రభుదాస్ సబ్బతి

"మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు" (1 యోహాను 1:8, 10). ఈ పత్రికను యోహాను క్రైస్తవులకు వ్రాసెను. గనుక రక్షింపబడి క్రైస్తవులైన తరువాత మరల పాపములో పడిపోవు అవకాశ మున్నట్లు ఈ వాక్యములు బోధించుచున్నవి. గాని ఆ లేఖకుడే యిట్లు వ్రాయుచున్నాడు: "దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపము చేయడు. వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయ జాలడు" (1 యోహాను 3:9). ఒకసారి రక్షింపబడిన వాడు యెల్లప్పుడు రక్షింపబడిన స్థితిలోనే యుండునను అబద్ధ సిద్ధాంతమును బోధించువారికి ఈ వాక్యము ఆధారముగా నున్నది. గాని రక్షింప బడినవారిలో అనేకులు తిరిగి ఇహలోకమును స్నేహించునట్లు క్రొత్త నిబంధనలో ఉదహరించబడినది (2 తిమోతి 4:10; 1 తిమోతి 1:19, 20; అపొ. 8:22; 1 కొరింథీ 5:1; హెబ్రీ 6:4-6; 2 పేతురు 2:20-22). అందువలన "మరణమువరకు నమ్మకముగా నుండుము" యని యోహాను వ్రాసెను (ప్రకటన 2:10).

ఒకచోట క్రైస్తవుడు పాపము చేయగలడనియు, మరియొక చోట పాపము చేయజాలడనియు యోహాను వ్రాసెను. ఈ రెండు వాక్యములు ఒకదానికొకటి విరుద్ధముగా నున్నట్లు కన్పించుచున్నవి. ఆత్మావేశ లేఖకుడు పరస్పర విగ్రహమును, భిన్నాభిప్రాయములు గల

ఈసంగతులు వ్రాయునని విశ్వాసులైనవా రెవరును ఒప్పుకొనక పోయినను, దేవుని వాక్యమునందు విభిన్నముగనే అగపడుచున్నవి. గనుక దేవుడు తన గ్రంథమందు పొత్తు కుదరని బోధలను వ్రాయించి యుండవచ్చునని యనుట యుక్తమా? దేవుడట్లు చేయడనియే ప్రతి నిజక్రైస్తవుని యొక్క విశ్వాసము. అయితే ఈ సమస్యకు పరిష్కార మేమి?

పాపము చేయజాలడు అను వాక్యములో "చేయుట" అను మాటకు గ్రీకు భాషలో - అభ్యాసము చేయుట, మానక చేయుట, మరల చేయుట, అనేక పర్యాయములు చేయుట, విడువకుండా చేయుట, అలవాటుగా చేయుట, చేయుచు యుండుట యను అర్థమిచ్చు 'పొయామై' అను పదము వాడబడినది. దేవుని బిడ్డయైనవాడు ఎన్నడును ఏవిధమైన తప్పుచేయడను భావము కాదుగాని పాపమును అభ్యసించడు యని గ్రహింపవలెను.

"ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని విధిని బాగుగా ఎరిగియుండియు, వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించు వారితో సంతోషముగా సమ్మతించుచున్నారు" (రోమా 1 : 32). "నేము పాపులమైతిమి, బహు కాలము నుండి పాపములో పడి యున్నాము" (యెషయా 64:5). "మానక దోషములు చేయువారి వెంట్రుకలు గల నడినెత్తిని ఆయన పగులగొట్టును" (కీర్తనలు 68:21). "కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా ?" (రోమా 6:1). పాపముచేయుట మానవ సహజము, క్షమించుట దేవుని తత్వము, పాపమునందు కొనసాగుట దయ్యపు తత్వము. అదియే మరణకరమైన పాపము.

"సకల దుర్నీతియు పాపము; అయితే మరణకరముకాని పాపము కలదు" (1 యోహాను 5:17). పాపములో హెచ్చు తగ్గులులేవు. "మనము సత్యమును గూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధి

ఫూర్వకముగా పాపము చేసిన యెడల పాపమునకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురు చూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును" (హెబ్రీ 10:26). గనుక పొరపాటున పాపము చేసినప్పుడు "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9). "నా దోషమును కప్పుకొనక నీయెదుట నా పాపము ఒప్పుకొంటిని; యెహోవా సన్నిధిని నా అతిక్రమములు ఒప్పుకొందు ననుకొంటిని; నీవు నా పాపదోషమును పరిహరించి యున్నావు" (కీర్తనలు 32:5). "నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము" యని దావీదు ప్రార్థించెను (కీర్తనలు 51:3). "అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు; వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును" (సామెతలు 28:13). గనుక "నీ చెడుతనము మానుకొని మారుమనస్సు నొంది ప్రభువును వేడుకొనుము" (అపో.కా. 8:22). ప్రియులారా, దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము (2 కొరింథీ 7:1).

---

## వెలుగై యుండుటను గూర్చి

**(*On Being Light*)**

—వాల్టర్ హార్ట్

ఎవరో ఒకరు నిన్ను కనిపెట్టుచున్నారు. వారు నీసంభాషణను ఆలకించుచున్నారు. వారు నీక్రియలను చూచుచున్నారు; నీ హృద

యాలోచనలను, నీ మన స్తత్వమును పరీక్షించుచున్నారు. నేను క్రైస్తవుడనని మరియు దేవుని వాక్య బోధకుడనని నీవు చెప్పుకొనుచున్న యెడల నిన్ను విమర్శనాత్మకముగా పరీక్షించు హక్కు వారికి సంపూర్తిగా కలదు.

యేసు తన శిష్యులకు ఇట్లు చెప్పెను: "మీరు లోకమునకు వెలుగై యున్నారు; కొండమీద నుండు పట్టణము మరుగై యుండ నేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచముక్రింద పెట్టరు కాని అది యింట నుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీప స్తంభముమీదనే పెట్టుదురు" (మత్తయి 5 : 14, 15). ఆయనను వెంబడించు మనకున్న ఘనత బాధ్యతలను గూర్చి ఇక్కడ ఆయన చెప్పుచున్నాడు. ఆయన లోకమునకు వెలుగై యున్నాడు (యోహాను 9:5). ఆయనను వెంబడించు మనము ఆయన వెలుగును ప్రకాశించుచు ఈ లోకమునకు వెలుగై యుండవలెను. వెలిగింపబడిన దీపము దాచిపెట్టబడకుండ అందరికీ కనబడేలాగున దీపస్తంభముమీద ఎట్లుంచబడునో అట్లే యేసు యొక్క శిష్యులమైన మనము అందరికీ కనబడుచు అందరిచే వీక్షించ బడేవారముగా యుందుము.

**కొండమీద నుండు పట్టణము మరుగై యుండనేరదు:** దీపము స్తంభము మీదనే యుండ వలెను. ఈ లోకపు కన్నులు నీపై యున్నవి గనుక జాగ్రత్తగా యుండుము. నేను క్రైస్తవుడనని మరి ముఖ్యముగా దేవుని వాక్య బోధకుడనని నీవు చెప్పుకొనుచున్న యెడల నీ మాటలను నీ చేష్టలను ఈ లోకస్తులు పరిశీలించి, విమర్శించె దరు గనుక సిద్ధపడి యుండుము.

**మనము యేసుకు రహస్య శిష్యులుగా యుండ లేము:** మనము దేనికొరకై నిలబడుచున్నామో, దేనిని విశ్వసించి ఆచరించు చున్నామో ప్రజలకు తెలియ జేయుటకు మనము భయపడు చున్నామా? అట్లయితే మన దీపమును మనము దాచిపెట్టుటలేదా!

ఇతరులకు సహాయకరముగా యుండుటకు, మేలుచేయుటకు మనము ఉన్నాము. క్రీస్తు వెలుగును మనకు మనమే దాచుకొనిన యెడల దీనిని మనము చేయలేము. వెలుగు సత్యమును, పవిత్రతను, జ్ఞానమును సూచించుచున్నది. గనుక క్రీస్తవుడు తన బోధనుబట్టి, మాదిరినిబట్టి అజ్ఞానమును, అంధకారమును తొలగించి జీవ మార్గమును బయలుపరచుటకు అన్వేషించవలెను (ఎఫెసీ 5:7-13). అంతేకాకుండ ప్రజలు క్రీస్తునొద్దకు ఆయన రక్షణలోనికి వచ్చునట్లుగా మనము క్రీస్తుయొక్క మహిమను ప్రకాశించవలెను, ఆయన చిత్తమును ప్రచురించవలెను.

## వారేమి చూచుచున్నారు?

మనలను ఈ లోకము పరీక్షించుచున్నది, నిజమే. అయితే వారేమి చూచుచున్నారు? క్రీస్తును, ఆయన సంఘమును ప్రాముఖ్యమని మనము చెబుతూ యుంటాము. అయితే మన క్రియలలో అది కనబడుచున్నదా? మన జీవితములో, మన మాటలో, మనము డబ్బు ఖర్చుపెట్టే విధానములో అది కనబడుచున్నదా?

మన కుటుంబ జీవితము సంగతి యేమిటి? భార్యాభర్తలుగా మన జీవిత మెట్లున్నది? మన పిల్లలు వినయ విధేయతలు కలిగి ఇతరులను గౌరవించేటట్లు పెంచబడుచున్నారా? మన గృహమును దర్శించినవారు నిశ్చయముగా యిది దీవించబడిన గృహమని చెప్పుకో గలరా? మనము మంచి మనసు గలవారమా? మన అప్పులను సకాలములో తీర్చుటకు ప్రయత్నించుచున్నామా? లేక అప్పులను ఎగవేసే వారమనే పేరు మన కున్నదా? మనము పనిచేయుచున్న యెడల ఏ రకమైన పనివారము? మనము కష్టపడి పనిచేయుచు నమ్మదగిన వారమా? లేక పని దొంగలమా?

మన ముపయోగించే పదజాలము ఎట్టిది? మనము చెప్పే 'జోక్స్' యెటువంటివి? మనకు కోపము వచ్చినప్పుడు ఎట్లు ప్రవర్తించెదము? మత్తయి 12:36, 37 మరియు యాకోబు 1:26 ను చదు

వుము. మనము చూచే చలనచిత్రములు ఎట్టివి? లేక మనము చదివే పుస్తకములు ఎట్టివి? ఒకడు నీ యింటిలోనికి వచ్చి నీ గోడలమీద నున్న బొమ్మలను, నీ యింట్లో కనపడే పుస్తకములను, మేగజైనులను చూచిన యెడల అతనికి నీ క్రైస్తవ్యమును బట్టి యెట్టి అభిప్రాయము కలుగును? ఫిలిప్పీ 4:8 ని చదువుము.

ఇతరుల యెడల మనమెట్లు ప్రవర్తించుదుము? వారి యెడల మనము గర్వముతోను, కోపముతోను ప్రవర్తించుదుమా? అట్లు గుచో మన వెలుగును మనము ప్రకాశించుచున్నామా? మన యింటిలో ఏదయినా కష్టముగాని, తొందరగాని కలిగినప్పుడు యేమి జరుగును? యెవరైనా జబ్బుగాయున్న యెడల లేక మరణించిన యెడల యేమి జరుగును? ఇంటినిండా గందరగోళము, నిరుత్సాహము లుండునా? లేక శాంతి సమాధానములు, విశ్వాస నిరీక్షణ లుండునా? ఫిలిప్పీ 4:4-7 చదువుము.

## మీ వెలుగును ప్రకాశింప నీయుడి :

క్రీస్తు యొక్క బోధకులవలె మన జీవితములు సహజముగా ఆయన కొరకు ప్రకాశించవలెనని మనము కోరవలెను. దానివలన మహిమాఘనతలు మనకు కాదుగాని మనలను రక్షించి సత్క్రియలు చేయుటకై ఆయనయందు మనలను సృష్టించిన దేవునికే చెందవలెను (మత్తయి 5:16; ఎఫెసీ 2:10). మనము చంద్రునివలె యుండవలెను - మన స్వంత వెలుగును గాక కుమారుని యొక్క వెలుగును ప్రకాశింప వలెను. "మీరు మూర్ఖమైన వక్రజనముమధ్య నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు .. సమస్త కార్యములను చేయుడి. అట్టి జనము మధ్యను మీరు జీవవాక్యము చేతపట్టుకొని లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు" (ఫిలిప్పీ 2 : 15, 16).

# దేవుడు నమ్మదగినవాడు

## ( *God is Faithful* )

"మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు" (1 కొరింథీ 1:9). మానవులు చపల మనస్కులు; వారు అబద్ధములాడెదరు; వారు వాగ్దానము చేసిన దానిని మరతురు. అయితే పరలోక దేవుడు ఎన్నడు మరచిపోడు; ఆయన అబద్ధమాడజాలడు. మార్పు జెందుచు భద్రత లేని ఈ లోకములో మన సృష్టికర్తయందు భద్రత, నిశ్చలత యున్నది. "ఈవిధముగా దేవుడు తన సంకల్పము నిశ్చలమైనదని ఆ వాగ్దానమునకు వారసులైనవారికి మరి నిశ్చయముగా కనుపరచవలెనని ఉద్దేశించినవాడై తాను అబద్ధమాడజాలని నిశ్చలమైన రెండు సంగతులనుబట్టి మనయెదుట ఉంచబడిన నిరీక్షణను...ప్రమాణముచేసి వాగ్దానమును దృఢపరచెను. ఈ నిరీక్షణ నిశ్చలమును స్థిరమునై మన ఆత్మకు లంగరువలె నుండి తెరలోపల ప్రవేశించుచున్నది" (హెబ్రీ 6:17-19).

దేవుడు చేసిన వాగ్దానములను ఆయన నెరవేర్చును. "ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు" (2 పేతురు 3:9). పాతనిబంధనలో దేవుడు చేసిన వాగ్దానమును ఆయన యేసుక్రీస్తునందు నెరవేర్చెను. అపొ. పౌలు ఇట్లనుచున్నాడు, వినుడి: "దేవుడు యేసును లేపి, పితరులకు చేసిన వాగ్దానమును మన పిల్లలకు నెరవేర్చి యున్నాడని మేమును మీకు సువార్త ప్రకటించుచున్నాము. ఆలాగే నీవు నాకుమారుడవు, నేడు నేను నిన్ను కంటిని అని రెండవ కీర్తనయందు వ్రాయబడి యున్నది" (అపొ. కా. 13:32, 33). దేవుడేమి చెప్పినను దానిని ఆయన నెరవేర్చును. దేవుడు తన మాటను నిలబెట్టుకొనును.

"కాబట్టి నీదేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను

ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొను వారికి తన నిబంధనను స్థిరపరచువాడును వేయి తరములవరకు కృప చూపువాడును నమ్మతగిన దేవుడుననియు తన్ను ద్వేషించు వారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపజేయుటకు వానికి దండన విధించువాడనియు నీవు తెలిసికొన వలెను. ఆయన తన్ను ద్వేషించువారి విషయము ఆలస్యము చేయక బహిరంగముగా వానికి దండన విధించును" (ద్వితీ 7:9, 10). ఆయనను ప్రేమించి ఆయనకు విధేయులగువారికి బహుమానము నొసగుటకు, ఆయన కవిధేయులగువారిని శిక్షించుటకు ఆయన నమ్మదగినవాడు. అబద్ధమాడ నేరని దేవుడు వాగ్దానముచేసిన నిత్యజీవ నిరీక్షణలో మనము పాలుపొందవలెననిన మన మాయనను ప్రేమించి ఆయనకు లోబడవలెను. అప్పుడు దావీదు సొలొమోనుకు చేసిన ఈవాగ్దానము మనదగును: "నీవు బలముపొంది, ధైర్యము తెచ్చుకొని యీ పని పూనుకొనుము, భయపడకుండుము, వెరవకుండుము, నా దేవుడైన యెహోవా నీతోకూడ నుండును ... ఆయన నిన్ను ఎంత మాత్రమును విడువక యుండును" (1 దిన వృత్తాంతములు 28:20).

—R. L. రాస్

## ఒక గొప్ప గ్రంధము

మనకున్న గొప్ప సాహిత్యము బైబిలు. దాని వివిధ లేఖకులు మనకు వేరేవిధముగా దొరుకని సమాచారము నందించిరి. ఈ గ్రంధము వివిధ సందర్భాలలో వివిధ కాలములలో వ్రాయబడెను. ఈ గ్రంధము ఏరీతిగావచ్చెనో, వారిలో ఒక లేఖకుడు మన కిట్లు తెలియజేసెను: "ఆజ్ఞవెంబడి ఆజ్ఞ, ఆజ్ఞవెంబడి ఆజ్ఞ; సూత్రమువెంబడి సూత్రము, సూత్రము వెంబడి సూత్రము; కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చును" (యెషయా 28:10-13).

[తరువాయి ఆఖరుపేజీలో

సత్యవాక్యమును గూర్చిన అనుభవ జ్ఞానము పొంద గోరుచున్నారా? అయితే మే మిచ్చు ఉచిత బైబిలు తర్ఫీతును పొందండి:

| | | |
|---|---|---|
| తర్ఫీతు కాలము | : | 6 వారములు |
| అర్హతలు | : | కనీసము 10వ తరగతి చదివి యుండ వలెను. |
| వయస్సు | : | 20 నుండి 60 సంవత్సరములు గలవారు రావచ్చును. |
| భోజన వసతులు | : | ఉచితము. |

బైబిలునందాసక్తి, శ్రద్ధాభక్తులు గలవారు మాత్రమే రావచ్చును. దరఖాస్తు ఫారమునకు ఈరోజే ఈ దిగువ చిరునామాకు వ్రాయండి:

DIRECTOR,

**KAKINADA SCHOOL OF PREACHING,**

**KAKINADA**–533.001 (A.P.)

P. O, Box 57

సమకూర్చబడిన ఈ వ్రాత ప్రతులలో మనము తెలిసికొనవలసిన ఆశ్చర్యకరమైన సంగతులున్నవి. అందరికి పైగా యున్నవాడును అందరినీ ఏలువాడునైన దేవుడు ఈ గ్రంథముద్వారా మనకు మానవుని ఆరంభము, మానవుని పతనము, రాబోయే లోకమునకు సిద్ధపడే విధానమును గూర్చి తెలియజేసియున్నాడు. "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పిరిల్లజేయును (కీర్తన 19:7). మన జీవమునకు భక్తికి కావలసిన వన్నిటి ఈ గ్రంథము మనకిచ్చుచున్నది (2 పేతురు 1:3). ఇందులోని వర్తమానము సంపూర్ణమైనది. దానికి కలుపకూడదు. ఈ పరిశుద్ధ గ్రంథమును మన మనుసరించెదముగాక!

---

**BOOK-POST**
Printed Book only

To
..............................
..............................
..............................

*From*
**SATYAWAKKU**
P.O. Box **80**
KAKINADA - 533 001